# ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి

- పలు నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి మే26(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన నర్సింగ్ కాలేజ్,అంబేద్కర్ భవనం నిర్మాణ పనులను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని, విద్యార్థులకు

మిగతా 2 లో...



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 27 | మే | 2025 ◆ పేజీలు : 5




# భూ నిర్వాసితులకు రూ.2.25 కోట్లు చెక్కులను పంపిణీ ఎమ్మెల్యే రాగమయి

## 7 ఏళ్ల రైతుల సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే.

**సత్తుపల్లి మే26(ప్రజా జ్యోతి):** ఎన్టీఆర్ కెనాల్, సింగరేణిలో భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు గత7 సంవత్సరాల నుంచి పరిష్కారం లభించక, నష్టపరిహారం అందక రైతులు ఎన్నోసార్లు జిల్లా అధికారులను కలిసినా ఉపయోగం లేకపోవడంతో, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో రేజర్ల,కొత్తూరు గ్రామాల్లో గల సుమారు 25 మంది రైతులు సింగరేణి ప్రభావిత ప్రాంతాలలో కుంట, అరకుంట భూములను కోల్పోయి పరిహారం అందక ఇబ్బంది పడుతున్న క్రమంలో సుబ్బారెడ్డి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దృష్టికి తీసుకెళ్లారు. అప్పటికప్పుడే జిల్లా అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా వారి భూముల నష్టపరిహారాన్ని అందించాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినారు. సోమవారం నాటికి 25 మంది రైతులకు రూ..2.25 కోట్లు రూపాయలను విడతల వారీగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతులు

మిగతా 2 లో...



# నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజావాణి

## మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి, ఒక్కొక్క దరఖాస్తుదారుతో ప్రత్యక్షంగా చర్చించారు.సమస్యల్ని తెలుసుకుని, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని తక్షణ పరిష్కారం సాధ్యమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పురానావృత సమస్యలు పునరావృతం కాకుండా చూసేలా అధికారులను ఆదేశించిన కమిషనర్, ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా పరిశీలించి పరిష్కరించాలని అన్నారు.కమాన్ బజార్ ప్రాంతం నుండి వచ్చిన దరఖాస్తుదారు సత్యం, తనకు ‘ టాక్స్’

మిగతా 2 లో...

# చాకచాక్యంతో ఎంతోమంది ప్రాణాలు కాపాడిన బాలాజీ..

- జిల్లా ఉన్నతాధికారులు చేతుల మీదుగా ఎన్నో అవార్డులు, రివార్డులు..
- తల్లాడ మండలంలో సుస్థిర స్థానాన్ని పదిల పరుచుకున్న బాలాజీ..

**తల్లాడ, మే 26(ప్రజా జ్యోతి న్యూస్):** పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు సేవలందించిన కానిస్టేబుల్ గా, ఎంతోమంది ప్రాణాలను కాపాడిన ప్రాణదాతగా తల్లాడ పోలీస్ కానిస్టేబుల్ బాణోతు బాలాజీ పేరు తెచ్చుకున్నారు. ఖమ్మం జిల్లాలోని తల్లాడలో ఒకే మండలంలో సుమారు 8మంది ఎస్ఐల దగ్గర విధులు నిర్వహించిన కానిస్టేబుల్ గా మంచి రికార్డును, పేరు ప్రఖ్యాతలను సొంతం చేసుకున్నాడు. ఏడేళ్ల పాటు విధులు నిర్వహించి అటు పోలీస్ శాఖలో,

మిగతా 2 లో...



# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పై దాడిని ఖండించిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ పాలకులు ఈవిధమైన దాడులను ప్రోత్సహిస్తూ"డైవర్షన్ పాలిటిక్స్"పాల్పడుతూ ప్రజాస్వామ్య విలువలను పాతరేస్తున్నారని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యుడి అధికారిక క్యాంపు కార్యాలయంపై దాడికి దిగిన కాంగ్రెస్ గుండాలను అడ్డుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు అత్యుత్సాహం కనబర్చి లాఠీలతో చితకబాదడం శోచనీయమని ఎంపీ రవిచంద్ర అన్నారు.క్యాంపు కార్యాలయంపై దాడికి దిగిన కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ఎంపీ వద్దిరాజు పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు.



# 33KV , 11KV ఫీడర్లపై ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్ల (FPIs) ఏర్పాటు

- విద్యుత్ శాఖ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసాచారి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక విద్యుత్ సరఫరా వ్యవస్థలో 33KV మరియు 11KV సుదూరమైన లైన్లలో ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్లు (FPIs) పెడుతున్నామని, బ్రేక్ డౌన్ సమయంలో, ప్రకృతి వైపరీత్యాలు, సాంకేతిక కారణాల వలన లైన్ మొత్తం తనిఖీ చేసే అవసరం లేకుండా, విద్యుత్ అంతరాయాలు కలిగిన భాగాన్ని ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్ విభజిస్తుంది. తద్వార అంతరాయం ఏ భాగంలో జరిగింది అనే విషయాన్ని వెంటనే విశ్లేషించి అక్కడికే వెళ్లి అట్టి విద్యుత్ అంతరాయాన్ని పున్నరుద్ధరణ చర్యలు చేపట్టడం ద్వారా విద్యుత్ అంతరాయాల సమయాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఖమ్మం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి పేర్కొన్నారు. ప్రాముఖ్యత గల ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్లను(FPIs) 33KV మరియు 11KV విద్యుత్ లైన్లలో అంతరాయాలు గుర్తింపు మరియు వాటి నివారణ ప్రక్రియను వేగవంతం చేయుటకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఇప్పటి వరకు జిల్లాలోని 18 విద్యుత్ ఫీడర్లలో, ఎఫ్ బి ఐ లను బిగించడానికి సాంకేతికంగా వ్యూహాత్మక 79 ప్రదేశాలను గుర్తించి సంబంధిత ప్రతిపాదనలు మంజూరి చేయడం జరిగింది . మొట్టమొదటిసారిగా మధిర నుంచి ఎర్రుపాలెం వరకు వెళ్ళు 40 కిలోమీటర్ల,33కె వి లైన్లో , ఐదు ప్రదేశాలలో , 33/11 కెవి సబ్ స్టేషన్ జానకిపురం నుండి వెలువడే గొల్లపూడి ఫీడర్లో మరో ఐదు ప్రదేశాలలో పెట్టెపని నీ సోమవారం పర్యవేక్షించడం జరిగింది. త్వరలో ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క తో ప్రారంభం చేయుటకు సన్నాహాలు జరుగుతున్నాయి.ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్ల పెట్టటడం వలన విద్యుత్ అంతరాయము జరిగిన భాగాన్ని త్వరితగతిన గుర్తించి, సమయాన్ని తగ్గించేందుకు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణను వేగవంతంగా చేపట్టేందుకు దోహదపడుతుందని చెప్పారు. విద్యుత్ వినియోగదారులకు ఉత్తమ సేవల తో పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి సాంకేతిక పద్ధతులను అవలంభిస్తున్నామన్నారు.

# గురుకుల సెక్రెటరీ నిర్వాకం పేద విద్యార్థులకు శాపం

- రాష్ట్రంలో 12 ఎస్సీ గురుకులాలలో ఇంటర్ విద్యకు సమాధి
- కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు– రోడ్డనపడ్డ కుటుంబాలు
- జిల్లా ఆడిషనల్ కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి వినతి
- పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర సహాయకార్యదర్శి వెంకటేష్,లక్ష్మణ్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక పేద విద్యార్థులకు ఉచిత వసతి, విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన గురుకుల విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టిస్తూ ఇంటర్ అడ్మిషన్స్ కళాశాలలను తొలగించడం, అదేవిధంగా గత 12 ఏండ్లుగా గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను ఆదుకోవాలని నిర్ధాక్షణ్యంగా తొలగించడం దుర్మార్గమని తక్షణమే గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణిని తొలగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత(పిడిఎస్‌యు) తెలంగాణ రాష్ట్ర సహాయకార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ డిమాండ్ చేశారు.పిడిఎస్‌యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ గురుకులాల్లో ఇంటర్ విద్యను కొనసాగించాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్ డే లో అడిషనల్ కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ లు మాట్లాడుతూ..ఈ గురుకులాల ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుకునే స్తోమత లేకనే ఎస్సీ గురుకులాల్లో చదువుకుంటున్నారు. ఆలాంటి విద్యార్థులకు ఇంటర్ విద్యను దూరం చేయడం సమంజసం కాదన్నారు. గురుకులాల్లో సెక్రెటరీ గా పనిచేసిన ఎవ్వరూ కూడా విద్యార్థులను విద్యకు దూరంచేసే ఇలాంటి దారుణ సంఘటనలకు పాల్పడలేదన్నారు. తక్షణమే గురుకుల సెక్రటరీ తొలగించాలని డిమాండ్ చేశారు. ముగ్గురు మంత్రులున్నటువంటి ఉమ్మడి జిల్లాలో కూసుమంచి, సత్తుపల్లి, భద్రాచలం కేంద్రంగా ఉన్నటువంటి ఇంటర్ గురుకులాలను తొలగించడం దారుణమని మంత్రులు నిద్రపోతున్నారా? అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా మూసివేసిన 12 ఎస్సీ గురుకులాల్లో విద్యను కొనసాగించాలని, తొలగించిన కాంట్రాక్ట్ ఉద్యోగులను విదుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు సందీప్ ప్రసాద్, పేరాల వెంకటేష్, అనిల్, మనోజ్ పాల్గొన్నారు.



# ఆంధ్ర లో ముగ్గురు సైబర్ నేరస్తులను అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 1.62 కోట్ల రూపాయలు మోసం చేసిన కేసులో ముగ్గురు వ్యక్తులను ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు ఆంధ్ర లోని విజయవాడలో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండలానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ కి ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 1.62 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో, కొంత డబ్బు అకౌంటికి వెళ్ళిన షేక్ సుభాని, వయసు 38 సం.రాలు అరెస్టు చేసి విచారించగా తను, ఇంకో ఇద్దరు దాసరి సునీల్ కుమార్ వయస్సు 37 సం.రాలు, సుదలగుంట్ల సాయిక్రిష్ణ వయసు 30 సం.రాలతో కలిసి నేరం చేసినట్లు ఒప్పుకున్నాడు. అట్టి ముగ్గురిని ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడలో అరెస్ట్ చేసినట్లు, ముగ్గురు నిందుతులను ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైం డి.ఎస్పీ సిహెచ్ ఆర్.వి ఫణిందర్ గారిని, ఇన్స్పెక్టర్ యాసీన్ అలీ గారిని, ఎస్సై లు రంజిత్ కుమార్, విజయ్ కుమార్ మరియు సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి.పి గారు అభినందించారు.

# గౌడ వసతి గృహం శంఖుస్థాపనకు తరలిరావాలి



**నేలకొండపల్లి, మే 26 ప్రజా జ్యోతి:**ఖమ్మం జిల్లా, రఘునాధపాలెం లో గౌడ వసతి గృహం నిర్మాణ శంఖుస్థాపన కు అధిక సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూ గౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు... ఈ నెల 29 న రఘునాధపాలెం లో అంగరంగ వైభవంగా కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గౌడ సంఘం బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. ఇటీవల మృతి చెందిన కాసాని వెంకన్న కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి మార్కం లింగయ్య, బొల్లగాని శ్రీనివాస్, వంశీ, జెర్రిపోతుల సత్యనారాయణ, ఎడవల్లి హుస్సేన్, పోలంపల్లి నాగేశ్వరరావు, చింతలపాటి భాస్కర్, కాసాని సతీష్, –బొమ్మగాని పుల్లయ్య, గుండు మహేష్, ఎడవల్లి వెంకటేష్, గుణగంటి రామ్మూర్తి బండి పహులత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హాయంలోనే సొంతింటి కల నెరవేరుతుంది

- మోటాపురం లో బీఆర్ఎస్ నుంచి 30 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు.



**నేలకొండపల్లి, మే 26 ప్రజా జ్యోతి :**కాంగ్రెస్ హాయంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. మండలం లోని మోటాపురం లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు సోమవారం మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నుంచి 30 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఎన్నికల సమయంలో ఇచ్చిన హమీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మాయమాటలతో పబ్బం గడిపిందని అన్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారికి మంత్రి శ్రీనివాసరెడ్డి అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, మండల నాయకులు వెంకన్న, బొందయ్య, వాసు, మధు తదితరులు పాల్గొన్నారు.

# ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సక్రమం కాదు.
- బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్.



**నేలకొండపల్లి, మే 26 ప్రజా జ్యోతి:**సిమెంట్, ఐరన్, ఇసుక ధరల పెరుగుదలను నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం ను సోమవారం తహశీల్దార్ వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేసిన లబ్దిదారులు ధరల వలన సంతోషంగా లేరని అన్నారు. విపరీతంగా పెరిగిన ధరలతో ఇళ్ల నిర్మాణం కష్టమేనని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఇసుక, సిమెంట్, ఐరన్ సబ్సీడీ పై అందించాలని కోరారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సక్రమంగా లేదని అన్నారు. అధికార –పార్టీ నాయకుల సూచనల మేరకు ఎంపిక జరిగిందని అన్నారు. అదే విధంగా రాజీవ్ యువ వికాసం పథకం అర్హత కలిగిన వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు, మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, కాళంగి వెంకటేశ్వర్లు, కందరబోయిన గోపి, గుండెపొంగు క్రాంతి పాల్గొన్నారు.

# శతాధిక వృద్ధుడు మృతి



**నేలకొండపల్లి, మే 26 ప్రజా జ్యోతి** :మండలం లోని మంగాపురం తండా కు చెందిన శతాధిక వృద్ధు డు భూక్యా పెద్ద సైదులు (100) సోమవారం మృతి చెందాడు. మృతుడు చెరువుమాధారం సోసైటీ డైరెక్టర్ గా పని చేశారు. ఆయన కు ఐదుగురు కుమారులు, ఇరు వురు కుమార్తెలు ఉన్నారు. ఆయ న మృతదేహం'ను పలువురు సం దర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి ని తెలియజేశారు.

# వ్యవసాయ కూలీలందరికీ 12 వేలు ఆర్థిక సహాయం ఇవ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.వి రామిరెడ్డి డిమాండ్.

నేలకొండపల్లి, మే 26 ప్రజా జ్యోతి :రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఉపాధి హామీ పనితో సంబంధం లేకుండా వ్యవసాయ కూలీలందరికీ 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం తక్షణమే అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేవీ రామిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని మోటాపురం, బీబియాతండా, కొరట్లగూడెం గ్రామాలలో ఉపాధి పని ప్రదేశాలు సందర్శించి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ళు దాటిన వృద్ధులకు, వికలాంగులకు గ్రామానికి దూరాలలో ఉపాధి హామీ పనిని కల్పించాలని డిమాండ్ చేశారు. కూలీలందరికీ సమ్మర్ అలవెన్స్ ని ఇవ్వాలని, ఇల్లు లేని నిరుపేదలైన కూలీలకు కేంద్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి 10 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనిలో ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ఫీల్డ్ అసిస్టెంట్లని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధి పని ప్రదేశంలో వద్ద కూలీలకు ప్రమాదం జరిగితే ఉచిత వైద్యంతో పాటు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పడిశాల పుణ్యవతి, శాంతి, బెల్లం లక్ష్మి, ఇంటూరి అశోక్, ఏలూరి కోదండ రామారావు, చిన్ని, మంకెన పల్లి నరసింహారావు, షేక్ పాషా, భూక్య జ్యోతి, వెంకట్ రాములు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఫోటో స్టూడియోలు బంద్ జయప్రదం చేయండి



ప్రజా జ్యోతి రఘునాథపాలెం ఫోటో స్టూడియోలు బంద్, కొరకు, ఫోటోగ్రాఫి వృత్తికి సంబంధించిన అన్నిరకాల వస్తువుల ధరలు పెరిగినందున ఫోటోగ్రాఫి రేట్ల సవరణ కొరకు స్టూడియోలు బందు. 27న బందు చేస్తున్నట్టు ఖమ్మం టౌన్ అధ్యక్షులు కమటం రఘు ప్రకటనలో తెలియజేయడం జరిగింది. సందర్భంగా అధ్యక్షులు కమటం రఘు, ఖమ్మం జిల్లా ఫోటో & వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టూడియోలు మరియు ఫోటోగ్రాఫి కి సంబందించిన కార్యకలాపాలు బంద్. ఫోటోగ్రఫీ రంగంలో ఎన్నో సంవత్సరాలుగా పాత ధరలనే కొనసాగిస్తున్నాము. అన్ని రకాల నిత్యవసర వస్తువులు మరియు మన అవసరాలు సంబంధించిన రేట్లు అన్ని పెరిగినాయి. కానీ మన ఫోటోగ్రఫీ రంగంలో మాత్రమే ధరలను పెంచుకోలేకపోతు న్నాము. కాబట్టి మన అవసరాల నిమిత్తం మనకు ఉన్న పరిస్థితుల్లో మన యొక్క రేట్లు సవరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందువల్ల ఈనెల 27వ తారీకు మంగళవారం రోజున జిల్లా వ్యాప్తంగా ఫోటోగ్రఫీకి సంబంధించిన అన్ని కార్యకలాపాలు మరియు స్టూడియోలు బంద్ చేసి మన యొక్క రేట్లు సవరించుకొనుటకు మరియు మన యొక్క పరిస్థితిని అందరికీ తెలిసే విధంగా చేయుట కోసం ఒక రోజు బంద్ పాటించాలని నిర్ణయించడం జరిగింది. కావున ఈ యొక్క బందు కు అన్ని మండలాల వారు సహకరించి జిల్లా వ్యాప్తంగా ఒక్కరోజు పాటించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి.

## క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి ప్రతీక

- క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మాజీ సర్పంచ్ బానోత్ కుమార్, మాజీ ఎంపిటిసి పెద్ద బోయిన ఉమా శంకర్.



కారేపల్లి, మే26,ప్రజా జ్యోతి: శారీరక మానసిక ఆరోగ్యానికి క్రీడలు దోహదపడతాయని తొడితల గూడెం మాజీ సర్పంచ్ బానోత్ కుమార్, మాజీ ఎంపిటిసి పెద్దబోయిన ఉమాశంకర్ అన్నారు. సింగరేణి మండలం తొడితల గూడెం గ్రామపంచాయతీ పంతులు నాయక్ తండా కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు. యూత్ నాయకులు తేజావత్ రాంజీలాల్, కెలోత్ కోటేష్ మాట్లాడుతూ పలు గ్రామాల నుండి 20 టీములు వచ్చాయన్నారు. విజేతలకు ప్రథమ ద్వితీయ బహుమతులుగా 10 వేలు,5 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఐదు రోజులపాటు ఈ క్రీడలు జరుగుతాయని, గెలుపొం దిన జట్లకు చివరి రోజు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో థామస్, శ్రీనివాస్, గణేష్, చందు, శ్యామ్, సిద్దు, చిట్టిబాబు, విఠల్, సంజయ్ కుమార్, నరేష్, బోడ శివ, రవీందర్, భీమ్ సింగ్, చరణ్ పాల్గొన్నారు.

## వివాదస్పద స్థలాన్ని పరిశీలించిన ఎస్సై



కారేపల్లి, మే 26, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లో గల వివాదాస్పద స్థలాన్ని సోమ వారం స్థానిక ఎస్సై ఎన్. రాజారాం పరిశీలించారు. మూతి చంద్రశేఖర్ తన స్వాధీనంలో ఉన్న స్థలంలో గల నారేకుల గది ఇంటిని కూల్చివేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఈనెల 24న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై, ఎన్. రాజారామ్ తెలిపా రు. అందులో భాగంగా ఆ స్థలం వద్దకు వెళ్లి పరిశీలన చేసినట్లు పేర్కొన్నారు. ఇరువురిని పోలీస్ స్టేషన్ కి పిలిపించి విచారణ చేపట్టనున్నట్లు చెప్పారు.

## మంజూరు పత్రాల పంపిణీ విషయంలో వివాదం...!



నేలకొండపల్లి, మే 26 ప్రజా జ్యోతి :మండలం లోని చెన్నారం గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల అనుమతి పత్రాలను పంపిణీ సందర్భంలో కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని చెన్నారం గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసేందుకు కార్యక్రమం చేపట్టారు. ఈ క్రమంలో ఇందిరమ్మ కమిటి సభ్యులను కాకుండా...మరియు మాజీ ప్రజాప్రతినిధులను కాకుండా ఇష్టానుసారంగా వ్యవహరించటం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య వివాదం చోటు చేసుకుంది. మాజీ సర్పంచ్ షేక్, మస్తాన్, సొసైటీ మాజీ చైర్మన్ చింతనిప్పు సైదులు తదితరులు సంబంధిత అధికారులను నిలదీశారు. ప్రోటోకాల్ ప్రకారం వేదిక పై నాయకులను అహ్వానించాలని చెప్పటంతో అదే మాదిరిగా మరోమారు పిలవటంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ ఏఈ లింగా, పంచాయతీ కార్యదర్శి ఎన్.రవి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి గాన కోకిల బెల్లి లలితక్క వర్ధంతి

- వీరనారి మనుల ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ సమీపంలో వీరనారీమణుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యాలయం లో వీరనారీమణుల సాధన సమితి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ గాన కోకిల జన సభ నాయకురాలు భువనగిరి జిల్లా లలితక్క 28వ వర్ధంతి సందర్భంగా కుల నిర్మూలన పోరాట సిద్ధాంతకర్త తెలంగాణ మలి దశ ఉద్యమ ఊపిరి పోసిన భోజన నాయకురాలు దళిత బహు జన ఉద్యమ స్ఫూర్తి ప్రదాత సామాజిక తెలంగాణ కోసం పరిమళించిన పోరాట యోధుడు మారోజు వీరన్న వర్ధంతి సభలను నిర్వహించడం జరిగింది. ఈరోజు మారోజు వీరన్న బెల్లి లలితక్క చిటపటలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. చేసిన సేవలను విస్మరించకుండా నివాళులు అర్పించడం పాల్గొన్నారు. బహు జన జేఏసీ మహిళా సంఘం పాల్గొన్నారు అదేవిధంగా బహు జన సంఘం జేఏసీ నాయకులు భద్రు నాయక్ సంజీవరావు, నాగేశ్వరరావు, రవీందర్, వీరేంద్ర నాయక్, శ్రీనివాస్ నాయక్, రవి, వీరనారి మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు ఉపేంద్ర బాయ్ జ్యోతి, ప్రవీణ్, ఝాన్సీ, సావిత్రి, కవిత సుదా, శ్రీదేవి, సరోజిని, సుభద్ర రమణి, రోహిణి, సంధ్య, శిరీష, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శోభారాణికి నివాళులర్పించిన జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు







తల్లాడ, మే 26 (ప్రజా జ్యోతి ):ఆంధ్రప్రభ సీనియర్ జర్నలిస్ట్ దాసరి శ్రీనివాసరావు సతీమణి శోభారాణి 47 గుండెపోటుతో ఆదివారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు జర్నలిస్టులు వ్యాపారవేత్తలు సోమవారం తల్లాడ మండలం మల్లవరం గ్రామంలోని నివాసం వద్ద మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**వైరా జర్నలిస్టులు నివాళి..** వైరా సీనియర్ జర్నలిస్టులు పారుపల్లి కృష్ణారావు, మేడా సూర్యప్రసాద్, తాండ్ర రమేష్, కొత్తా వెంకటేశ్వర్లు, ఏపూరి రాజారావు, సుతకాని ప్రేమ్ చందు, పులి కృష్ణార్జునరావు, ఎక్కిరాల శ్రీనివాసరావు, అక్కి శెట్టి రవితేజ రవితేజ, గొల్లమందల విజయ్ తదితరులు నివాళులు అర్పించారు.

**తల్లాడ జర్నలిస్టులు..** తల్లాడ సీనియర్ జర్నలిస్టులు ఎండి బహదూర్, గుడిపల్లి నారాయణ, దుగ్గిదేవర అజయ్ కుమార్, ఎండి ముస్తఫా, గొడ్డ బాబురావు, దేవబత్తిని సీతారాములు, మోదుగు జయరాజ్, షేక్ మెహరాజ్, నారపోగు ప్రసాద్, సురేష్, జి నరసింహారావు, ప్రేమ్ కుమార్, ఇస్రాయేలు, జి శ్రీనివాసరావు, చలపతి గౌడ్, తదితరులు నివాళులు అర్పించారు.

**తల్లాడ నాయకులు..** కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, ఆపతి రామారావు, దుగ్గిదేవర వెంకట్ లాల్, కటికి కిరణ్ కుమార్, కొమ్మినేని వెంకటేశ్వర్లు కె.వి,. దిరిశాల నరసింహారావు, దీవెల కృష్ణయ్య, దగ్గులా రఘుపతి రెడ్డి, అయినాల రామ లింగేశ్వరరావు, షేక్ లాల్ మియా, డి. శ్రీనివాసరావు తదితరులు నివారణ అర్పించారు. తల్లాడ మండలానికి చెందిన వ్యాపారవేత్తలు, రాజకీయ ప్రముఖులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, తదితరులు ఆమెకు కడసారి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# వైరాలో తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ






**తల్లాడ(వైరా), మే 26 (ప్రజా జ్యోతి );** వైరాలో వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థలు లయన్స్ క్లబ్బుల సోమవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ విజయం సాధించిన నేపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత సైన్యానికి దేశమంతా ఏకమై అభినందనలు తెలుపుతూ త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞతగా మన ఐక్యత చాటడానికి జాతీయవాదుల ఆధ్వర్యంలో మన సైతం దేశం కోసం అంటూ నినాదాలు చేస్తూ తిరంగా ర్యాలీ నిర్వహించారు. వైరా పట్టణంలోని పాత శివాలయం నుండి కొత్త బస్టాండ్ వరకు ఘనంగా తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ తిరంగా ర్యాలీలో భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులు సిపిఐ పార్టీ మేధావులు విద్యార్థులు మహిళలు తదితరులు ఈ ర్యాలీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తిరంగా ర్యాలీ ప్రోగ్రాం జిల్లా కో కన్వీనర్ బండారు నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ర్యాలీలో వైద్యులు టీచర్స్ మేధావులు విద్యార్థులు అన్ని వర్గాలకు చెందిన జాతి వాదులందరూ జాతీయ జండాలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ జిల్లా ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, ఉంద్రు శ్యాంబాబు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు, తోటకూర శ్రీకాంత్ లగడపాటి ప్రభాకర్ రావు, చింతోజు నాగేశ్వరరావు, ఉయ్యూరి రామకృష్ణ, నూకల ప్రసాద్ రావు, నూకల శ్రీనివాసరావు నూకల అన్నపూర్ణ రాయల అన్నపూర్ణ గజ్జల మణి గజ్జల కృష్ణ షేక్ లాల అహ్మద్ జిల్లా బిజెపి అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు వైరా పట్టణ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ వైరా రూరల్ అధ్యక్షులు దోస్పాటి కళ్యాణ్ దోసపాటి కళ్యాణ్ భూక్య రమేష్ కొవ్వూరు నాగేశ్వరరావు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## బదలీపై వెళ్లిన తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ కి ఆత్మీయ వీడ్కోలు సభ



**బోనకల్,మే 26, ప్రజాజ్యోతి :** మండల తాహాసిల్దారుగా ఒక సంవత్సరము తొమ్మిది నెలలు విశిష్ట సేవలు అందించిన అనిశెట్టి పున్నం చందర్ సాధా రణ బదిలీల్లో భాగంగా ఇటీవ లే బదిలీపై తన సొంత జిల్లా మహబూబాబాద్కు వెళ్ళారు, పున్నం చందర్ పదవి బాధ్యత లు స్వీకరించిన నాటి నుండి మండలంలో దీర్ఘకాలికంగా ఉన్న పలు రెవెన్యూ సమస్యల ను పరిష్కరిస్తు,తాహసిల్దార్ కార్యాలయానికి సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రతి ఒక్కరికీ కుల మత రాజకీయాలకు అతీతంగా చట్టపరంగా సేవలందించి తనదైన శైలిలో కృషి చేసి,ఎవరిని నొప్పించకుండా,మెప్పించి ఓ మంచి అధికారిగా పేరు తెచ్చుకున్న వారి సేవలకు గుర్తుగా మంగళవారం బోనకల్ మండల కాంగ్రెస్ కమిటీ పక్షాన మండల కేంద్రంలోని శ్రీ సాయి బాబా ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు,ముఖ్య నాయకులు,ప్రింట్ &ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఎస్సై కూచిపూడి జగదీష్ పై ఎస్సీ, ఎస్టీ కమిషన్ లో ఫిర్యాదు

- దళితుడు సందీప్ ను కొట్టి,మానసికంగా వేధించిన వైనం
- వేధింపులు తాళలేక గడ్డిమందు తాగి ఆతహత్య యత్నానికి పాల్పడిన యువకుడు
- ఎస్సై పై కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆగ్రహం
- విచారణకు ఆదేశిస్తూ సిపి సునీల్ దత్ కి లేఖ

**తిరుమలాయపాలెం, మే 26, ప్రజా జ్యోతి :**దళిత యువకుడి ఆత్మహత్య యత్నానికి కారణమైన ఎస్సై పై చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ లో బాధితుడి తండ్రి ఫిర్యాదు చేశారు. తిరుమలాయపాలెం మండలంలోని ఎర్రగడ్డ గ్రామంలో నల్లమల్ల నిరన్ కుమార్ ఇంట్లో మే మూడో తారీఖున చోరీ జరిగింది. ఈ చోరిలో భాగస్వామ్యమైన బెల్లం అభిలాష్ అనే వ్యక్తిని కేసులో తప్పించే క్రమంలో ఎస్సై కూచిపూడి జగదీష్ విచారణ పేరుతో తన కుమారుడు దారమళ్ళ సందీప్ ను పోలీస్ స్టేషన్ కి పిలిపించి కొట్టి, మానసికంగా వేధించడంతో వేధింపులు తాళలేక శీతల పానీయంలో గడ్డిమందు కలుపుకుని సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడని తండ్రి తిరుపయ్య ఆరోపించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న సందీప్ కి న్యాయం చేయాలని, ఆత్మహత్య యత్నానికి కారణమైన ఎస్సై జగదీష్ పై, చొరికి ప్రోత్సహించిన బెల్లం అభిలాష్ పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడంతో పాటుగా అభిలాష్, ఎస్సై వ్యక్తిగత చరవాణి కాల్ డేటాను వెలికితీసి, ఎస్సైని సర్వీస్ నుండి తొలగించి, విచారణకు ఉన్నతాధికారిని నియమించాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకి సోమవారం ఫిర్యాదును అందజేశారు. తక్షణమే స్పందించిన చైర్మన్ బక్కి వెంకటయ్య ఎస్సై జగదీష్‌తో చరవాణిలో మాట్లాడి, కులవివక్షతను చూపించడం సరైంది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సందీప్ కి న్యాయం చేస్తామని హామినిస్తూ విచారణ కై ఖమ్మం సిపి సునీల్ దత్ ను విచారణకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గోవింద గురులింగం, పిడియాల రామయ్య, బి.ఎస్.పి పార్టీ పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే, పోలేపొంగు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## గేదెను ఢీకొట్టి ద్విచక్ర వాహనదారుడు మృతి



**బోనకల్,మే 26,(ప్రజాజ్యోతి):**రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది,వివరాల్లోకి వెళితే ఆదివారం రాత్రి నాగుల వంచ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మండలంలోని మోటమర్రి గ్రామానికి చెందిన వత్సవాయి నరేష్ ఖమ్మం నుంచి ద్విచక్ర వాహనంపై బయలుదేరి ఇంటికి వస్తున్న సమయంలో నాగులవంచ దగ్గర పెట్రోల్ పంపు సమీపంలో రోడ్డుపై గల పశువులను వేగంగా ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనం పై నుండి పడి అక్కడికక్కడే మృతి చెందారు,నరేష్ మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో కాంట్రాక్ట్ పద్ధతిపై వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూన్నాడు.

## తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఇండ్ల స్థలాలు ఇచ్చి పట్టాలు ఇవ్వని వైనం

- కాలయాపన చేస్తున్న ప్రభుత్వం
- పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి



**తిరుమలాయపాలెం, మే 26, ప్రజా జ్యోతి :**తిరుమలయపాలెం మండల కేంద్రంలో ఇండ్ల స్థలాలకు పట్టాలిచ్చారు కానీ భూమి చూపించలేదు. ఇండ్ల స్థలాలు కేటాయించిన వారికి భూమి చూపించాలని కోరుతూ ఎమ్మార్వో కి సిపిఎం వినతి తిరుమలాయపాలెం మండల కేంద్రంలో 130 మందికి 2004లో పట్టాలిచ్చారు కానీ ఇంతవరకు పట్టాలు ఇచ్చిన వారికి భూమి చూపించలేదని ఇందిరమ్మ ఇండ్లు వస్తే అందులో కట్టుకోవాలని ఎదురుచూస్తున్న ప్రజలకు అన్యాయము జరుగుతుందని వెంటనే భూమి చూపించి పేదలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ పట్టాలిచ్చి భూమి చూపించడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి నిరుపేదలకు న్యాయం చేయాలని లేనియెడల నిరుపేద ప్రజలను తీసుకుని వెళ్లి ఆ యొక్క భూమిని పేదలకు కేటాయించాల్సిన వస్తుందని ప్రభుత్వం స్పందించి తక్షణమే ఇండ్ల స్థలాల పంపిణి కార్యక్రమం జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొమ్ము నాగేశ్వరరావు, నాగార్జున, నాగాటి సురేష్, దొడ్డ లింగస్వామి, నర్సుల వెంకటేష్, సోము పొంగు రాము, శంకర్, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అర్హ్వులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- రాజీవ్ యువ వికాసం అమలు చేయండి బీజేపీ జిల్లా కన్వీనర్ నంబూరి
- వికలాంగులు,వితంతువులు ఎంత మంది కి ప్రాధాన్యత ఇచ్చారు
- ఇందరమ్మ ఇళ్లకు ప్రభుత్వ నియమ నిబంధనలు లేవా



**కల్లూరు,మే 26 (ప్రజాజ్యోతి)**రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు,రాజీవ్ యువ వికాసం వంటివి పథకాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులు కి ప్రభుత్వం ఉద్యోగాలు ఉన్న వారికీ ఇస్తున్నారు.నిజమైన అనర్హులకు మాత్రము అందని ద్రాక్ష లాగే ఉన్నది. ప్రభుత్వం వారు ప్రకటించిన అర్హత ప్రమాణాలు కనీసం పాటించ లేదని అర్హులకు మొండి చేయి చూపుతున్నారని,నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన 3500 ఇందిరమ్మ ఇండ్లను నిజమైన అర్హులకు మాత్రమే అందజేయాలని కల్లూరులోని ఆర్డీవో కార్యాలయంలో రెవిన్యూ డివిజనల్ అధికారిని కలుసుకొని వినతిపత్రం అందించిన బీజేపీ జిల్లా కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు.ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఈవీ రమేష్ లు మాట్లాడుతూ వికలాంగులు,వితంతువులు ఎంత మంది కి ప్రాధాన్యత ఇచ్చారు.అర్హులకు కాకుండా అనర్హులకు అందించిన ఎడల లబ్ది చేకూరని అర్హులతో కలిసి నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ణి వీరంరాజు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు లు జొన్నలగడ్డ నరేష్ కల్లూరు మండల అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ,సాలి శివకృష్ణ, చల్లా నాగులు, బొర్రా నరసింహారావు,పర్సా రాంబాబు, చాలా అప్పారావు, పానుగంటి కృష్ణయ్య, మండవ వెంకట రామిరెడ్డి,రంగు రవి,పెరిక కిరణ్,కురివెళ్ల కృష్ణమాచారి, వంగల శ్రీను,దొడ్డపునేని వెంకటేశ్వరరావు,పోటు వీరభద్రం, తుమ్మలపూడి పుల్లారావు,కోటా సుధాకర్, పసుపులేటి సుబ్బారావు, ఆనంగి నరసింహారావు,రాయల రమేష్ జర్పుల నాగులు,మండల ప్రధాన కార్యదర్శి గుండపునేని అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.